W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం


20-3-2025





## ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాల
# భారీ ఆపరేషన్
### పేలుడు పదార్థాలు స్వాధీనం

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల వ్యతిరేకంగా భద్రతా బలగాలు మరో కీలక ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశాయి. సుక్మా జిల్లా భీజ్జీ పోలీస్ స్టేషన్ పరిధిలోని డాంటెష్‌పురం అడవుల్లో భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.



02

## ఆరోగ్య భద్రతకు మెరుగైన వైద్యసేవలు

"రాజీవ్ ఆరోగ్య శ్రీ" పథకాన్ని మరింత విస్తరించి ఉచిత వైద్యం పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచారు.

కొత్త మెడికల్ కాలేజీలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు భారీగా నిధులు కేటాయించారు.

## యువతకు నూతన ఉపాధి అవకాశాలు

తెలంగాణ ప్రభుత్వం యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని "యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ" ఏర్పాటుకు రూ. 1,000 కోట్ల కేటాయించింది. ప్రతి సంవత్సరం 30,000 మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పించనుంది.







## విద్యా సంస్కరణలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరించేందుకు "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు" పథకం కింద రూ. 11,600 కోట్లను కేటాయించారు. విద్యార్థులకు ఐ ఐ టి జె ఈ ఈ, నీట్ కోచింగ్, స్పోర్ట్స్, కళలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

# సంక్షేమానికి కొత్త దిశ

## బడ్జెట్ పై హర్షధ్వానాలు

- వ్యవసాయానికి భారీ కేటాయింపులు
- మహిళా సాధికారతకు 'మహాలక్ష్మి'
- యువతకు ఉపాధి అవకాశాలు
- ఆరోగ్య భద్రతకు మెడికల్ కాలేజీలు విస్తరణ

03

ఇల్లందు, మహా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్‌పై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ, అభివృద్ధి లక్ష్యంగా రూపొందించిన ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి కొత్త దిశను సూచిస్తోంది. రైతులకు ఆర్థిక భరోసా, మహిళలకు సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా సంస్కరణలు, ఆరోగ్య రంగానికి మెరుగైన మౌలిక వసతులు - ఇవన్నీ ఈ బడ్జెట్‌లో ప్రతిబింబించాయి. ముఖ్యంగా "తెలంగాణ రైజింగ్ 2050" అనే దీర్ఘకాలిక ప్రణాళిక ద్వారా రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి దిశగా నడిపించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. పారదర్శక పాలన, సమతుల్య వృద్ధికి పెద్దపీట వేసిన ఈ బడ్జెట్‌పై రైతులు, మహిళలు, ఉద్యోగులు, పారిశ్రామిక వేత్తలు, విద్యార్థులు, ఆరోగ్య రంగ నిపుణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



FOLLOW: @ANNTELUGU
20-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాల భారీ ఆపరేషన్

**భద్రాచలం - మహా:** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల వ్యతిరేకంగా భద్రతా బలగాలు మరో కీలక ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశాయి. సుక్మా జిల్లా భీజ్జీ పోలీస్ స్టేషన్ పరిధిలోని డాంటెష్పురం అడవుల్లో భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు దాచి ఉంచిన బిజిఎల్ లాంచర్, 12 బోర్ రైఫిల్, 55 జెలటిన్ స్టిక్స్ లాంటి ఆయుధాలను భద్రతా బలగాలు గుర్తించి పట్టుకున్నారు.



### డాంటెష్పురం అడవుల్లో మావోయిస్టుల కుట్ర భగ్నం

సుక్మా జిల్లా భీజ్జీ ప్రాంతంలో మావోయిస్టులు పెద్ద స్థాయిలో దాడులకు సిద్ధమవుతున్నట్లు సమాచారం అందుకున్న భద్రతా బలగాలు, గస్తీ చర్యలను ముమ్మరం చేశాయి. అనంతరం డాంటెష్పురం అడవుల్లో జరిపిన తనిఖీల్లో పేలుడు పదార్థాలు, ఆయుధాలు, బుల్లెట్లు దొరికాయి. ఇది మావోయిస్టుల ఆక్రమణ వ్యూహంలో భాగంగా దాచి ఉంచిన ఆయుధ భాండాగారమని అధికారులు వెల్లడించారు.

### భీమవరం గ్రామంలో మావోయిస్టుల భారీ స్థూపం కూల్చివేత

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బగా, భద్రతా బలగాలు మరో కీలక చర్య చేపట్టాయి. బీజాపూర్ జిల్లా ఉసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమవరం గ్రామంలో మావోయిస్టులు నిర్మించిన భారీ స్మారక స్థూపాన్ని భద్రతా బలగాలు జేసీబీ సహాయంతో ధ్వంసం చేశారు.

### మావోయిస్టులకు గట్టి హెచ్చరిక

భద్రతా బలగాల ఈ చర్య మావోయిస్టులకు గట్టి హెచ్చరికగా మారింది. మావోయిస్టుల నిర్మాణాలను ధ్వంసం చేయడంతో పాటు, వారికి శస్త్ర సామగ్రిని అందించే మార్గాలను కూల్చివేయడం లక్ష్యంగా భద్రతా బలగాలు ముందుకు సాగుతున్నాయి. భవిష్యత్తులో మావోయిస్టుల విస్తరణకు అడ్డుకట్ట వేయడానికి మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా, బీజాపూర్, దంతేవాడ జిల్లాల్లో మావోయిస్టులపై భద్రతా బలగాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో అత్యాధునిక నిఘా పరికరాలతో గస్తీ పెంచారు. భవిష్యత్తులో మావోయిస్టుల ఉనికిని పూర్తిగా అణచివేసేలా ప్రభుత్వ విధానాలు కఠినతరంగా కొనసాగనున్నాయి. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో మావోయిస్టు కదలికలను నియంత్రించడంలో భద్రతా బలగాలు మరో ముందడుగు వేశాయి. ఛత్తీస్‌గఢ్‌లో శాంతి నెలకొల్పే దిశగా ఈ చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# కీచక ఉపాధ్యాయుడి దురాగతాలకు తెర

**కొత్తగూడెం - మహా:** విద్యార్థులకు మార్గదర్శకుడిగా ఉండాల్సిన ఉపాధ్యాయుడే కీచకంగా మారితే%ొ% సమాజం ఊరుకుంటుందా? టేకులపల్లి మండలంలోని సంపత్‌నగర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఓ హిందీ ఉపాధ్యాయుడు తన హద్దులు దాటి మానవత్వానికి మచ్చతెచ్చేలా ప్రవర్తించాడనే ఆరోపణలతో ఊహించని పరిణామాలు చోటుచేసుకున్నాయి. కీచకుడి నీచ కార్యాన్ని వెలికితీసిన గ్రామస్థులు, అతడిని నిలువరించేందుకు ఏకమై విలయతాండవం సృష్టించారు.

### ఆచార్యుడా? ఆకతాయివా?

పాఠశాలలో పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయుడే అసభ్య ప్రవర్తనకు పాల్పడ్తాడంటే సమాజం తలదించు కోవాల్సిన పరిస్థితే! హిందీ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రతాప్ సింగ్, అదే పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థినిపై కన్నేశాడు. ఒంటరిగా ఉన్న సమయంలో బాలికను తన దురాశకు బలిచేయాలని ప్రయత్నించాడు. కానీ, బాలిక ధైర్యంగా ప్రవర్తించి అతని నీచ యత్నాన్ని తిప్పికొట్టింది. వెంటనే ఈ విషయం తల్లిదండ్రులకు తెలిపింది. బాలిక చెప్పిన విషయాన్ని విన్న కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఉగ్రూతలూగిపోయారు.



> **పాఠశాల అనేది మందిరం**
>
> ఈ ఘటన విద్యావ్యవస్థలో చీకటి కోణాన్ని చూపిస్తోంది. సమాజం కేవలం నిందితుల శిక్షే కాదు, ఇలాంటి ఘోరాలు పునరావృతం కాకుండా మరింత కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తోంది. ఒక గురువు విద్యార్థులకు దారి చూపించాలి కానీ, వారి భవిష్యత్తును కాలరాయడం ఎంత దారుణం? ప్రజల చేతిలో దేహశుద్ధి జరిగినా, మరింత గట్టి శిక్షలే సామాజిక న్యాయాన్ని నిలబెట్టగలవు!

ఊరంతా ఈ విషాద ఘటనను తెలుసుకుని రగిలిపోయింది. వెంటనే గ్రామస్థులు పాఠశాలవైపు పోటెత్తారు. ఈ పరిణామాలను ముందుగానే అంచనా వేసిన ప్రతాప్ సింగ్ అక్కడి నుంచి పరారయ్యాడు. కానీ, ఊరంతా అతన్ని వదిలేదెలా? మళ్లీ బుధవారం మధ్యాహ్నం గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాఠశాలకు చేరుకుని, అక్కడ ఉన్న అతడిని పట్టుకున్నారు. ఒక్కసారిగా అగ్రహజ్వాలలై మారిన గ్రామస్థులు అతడిపై విరుచుకుపడ్డారు. ఉగ్రరూపం దాల్చిన గ్రామస్తుల ముందు కీచక ఉపాధ్యాయుడు వణికిపోయాడు. అతని చేతికి పట్టిన చాకిరి ప్రతిపత్రం దొంగతనానికి కాదు, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి! కానీ, తన బాధ్యతను పక్కన పెట్టి, నీచ చర్యకు పాల్పడినందుకు ప్రజల తీర్పు ఎదురైంది. ఏకంగా అతడిని చితకబాది, ఈ భూమ్మీద ఇకపై ఇలాంటి నీచ చర్యలు ఎవరూ చేయకూడదనేలా దేహశుద్ధి చేశారు.

## గ్రూప్ - 1 పరీక్షా ఫలితాలలో ఇల్లందు ఎస్ఐ ప్రతిభ

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 19 ,మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో 502.5 మార్కులను సాధించిన ఇల్లందు ఎస్సై సందీప్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ గ్రూప్ – 1 పరీక్షలకు హాజరయ్యి ఉత్తమ ఫలితం సాధించినందుకు గాను సందీప్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. సాధారణ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి ప్రస్తుత పోటీ ప్రపంచంలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కష్టపడుతున్న ఎస్సై సందీప్ భవిష్యత్తులో కూడా మంచి విజయాలను సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బార్ ఎన్నికల కోలాహలం

**కొత్తగూడెం, మార్చి19, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బార్ అసోసియేషన్ లో ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది మార్చి 17 నుండి 20 మార్చి వరకు నామినేషన్ల ఘట్టంలో 34 మంది సభ్యులు వివిధ పోస్టులకు నామినేషన్ దాఖలు చేశారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, జనరల్ సెక్రెటరీ జాయింట్ సెక్రెటరీ, లైబ్రరీ సెక్రెటరీ, ట్రెజరర్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ, మహిళా రిప్రజెంటేటివ్ ల పోస్టులు భర్తీ కానున్నాయి. నేటి వరకు 34 సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 22న విత్ డ్రాస్ అదేరోజు నాలుగు గంటలకు, ఫైనల్ లిస్టు ఐదు గంటలకు బార్ నోటీసు బోర్డుపై పెడతారు. ఈనెల 27న సభ్యుల భవితవ్యం తేలనున్నది. చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ పలువెల గణేష్ బాబు అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్స్ ఎర్రపాటి కృష్ణ మరియు పాల రాజశేఖర్లు గా నిర్వహిస్తారని పలివెల గణేష్ బాబు తెలిపారు.



## గత బడ్జెట్లకు భిన్నంగా రాష్ట్ర బడ్జెట్

**కొత్తగూడెం, మార్చి 19,మహా:** గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్కు భిన్నంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తమ బడ్జెట్ను ప్రవేశ పెట్టిందని, గతంలో అంకెల గారడీ స్పష్టంగా కనిపించగా ప్రస్తుత బడ్జెట్ వాస్తవానికి దగ్గరలో ఉందని, గత బడ్జెట్ కంటే 14,505 కోట్లు తగ్గుదలతో బడ్జెట్ ప్రెవేశపెట్టడం ఇందుకు నిదర్శనమని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై సాబీర్ పాషా స్పందిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ముందస్తు వ్యూహంలో భాగమేనన్నారు. ఆరు గ్యారంటీలకోసం 56వేళా కోట్లు కేటాయించడం ఆహ్వానించదగిందే అయినప్పటికీ ఆచరణ అనుమానమేనన్నారు. వ్యవసా రంగానికి బడ్జెట్ పెంచి సాగునీటి ప్రాజెట్లులకు కేవలం రూ.23వేళా కోట్లు మాత్రమే కేటాయించడం సరైంది కాదన్నారు. విద్య, వైద్య రంగాలకు, సంక్షేమ రంగానికి అన్యాయం చేశారని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రము రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోండని, అప్పులు తెస్తేనే రాష్ట్ర నడిచే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఎస్సి, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమని, ఐతే వీరికి కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా రంగాలకు కేటాయించిన బడ్జెట్లోని ప్రతి పైసా పూర్తి స్థాయిలో ఖర్చుచేస్తేనే ప్రజలు హర్షిస్తారాన్ని అన్నారు.



## ఎస్సీ వర్గీకరణపై కారేపల్లిలో సంబురాలు

**కారేపల్లి, మహా:** సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యం కావటంతో గురువారం సంబురాలు జరుపుకున్నారు. కారేపల్లి అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహంతో పాటు ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిచారు. ఈ సందర్భగా ఎంఆర్పీఎస్ నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ కోసం మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఎందరో త్యాగాలు ఉన్నాయన్నారు. వర్గీకరణకు మద్దతు పలికిన రాజకీయ పక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మదర్ థెరిస్సా గోల్డ్‌మెడల్ అవార్డు గ్రహితన ఆదెర్ల శంకర్, కళకారుడు పాటమ్మ నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ వైరా నియోజకవర్గ ఇంచార్జీ సంజీవరావు. జిల్లా నాయకులు ఆదెర్ల అంజయ్య, ఆదెర్ల రాములు, రాయల శ్రీనివాస్, కేసగాని బాలకఅష్ణ, అలగాడి ఉపేందర్, ఆదెర్ల ఉపేందర్ ఆదెర్ల రామారావు, నాగరాజు వినయ్, వడ్లకొండ సాంబ, గిట్టగనుపుల సాంబ, ఆదెర్ల గౌతం, కొమ్ము జ్ఞానయ్య తదితరులు పాల్గొన్నారు







# సంక్షేమానికి కొత్త దిశ

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్‌పై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ, అభివృద్ధి లక్ష్యంగా రూపొందించిన ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి కొత్త దిశను సూచిస్తోంది. రైతులకు ఆర్థిక భరోసా, మహిళలకు సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా సంస్కరణలు, ఆరోగ్య రంగానికి మెరుగైన మౌలిక వసతులు %-% ఇవన్నీ ఈ బడ్జెట్‌లో ప్రతిబింబించాయి. ముఖ్యంగా "తెలంగాణ రైజింగ్ 2050" అనే దీర్ఘకాలిక ప్రణాళిక ద్వారా రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి దిశగా నడిపించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. పారదర్శక పాలన, సమతుల్య వృద్ధికి పెద్దపీట వేసిన ఈ బడ్జెట్‌పై రైతులు, మహిళలు, ఉద్యోగులు, పారిశ్రామిక వేత్తలు, విద్యార్థులు, ఆరోగ్య రంగ నిపుణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం - మహా**

- బడ్జెట్ పై హర్షధ్వానాలు
- వ్యవసాయానికి భారీ కేటాయింపులు
- మహిళా సాధికారతకు 'మహాలక్ష్మి'
- యువతకు ఉపాధి అవకాశాలు
- ఆరోగ్య భద్రతకు మెడికల్ కాలేజీలు విస్తరణ

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు బడ్జెట్‌లో రూ. 20,000 కోట్ల కేటాయింపు చేసింది. "తెలంగాణ రైతు భరోసా" పథకం కింద

## రైతుల కోసం భారీ కేటాయింపులు

ప్రతి రైతుకు ఏడాదికి ఎకరానికి రూ. 12,000 నగదు సాయం అందించనుంది. రైతుల రుణభారం తగ్గించేందుకు రూ. 2 లక్షల లోపు రుణాలను పూర్తిగా మాఫీ చేసింది. అదనంగా, మార్కెట్ మద్దతు ధర పెంపు, సాగు భద్రత నిధి, ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం పథకాలను ప్రకటించింది.

మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా 'మహాలక్ష్మి' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరు

## మహిళల కోసం మహాలక్ష్మి పథకం

గ్యాస్ సిలిండర్లు రూ. 500కే అందించనున్నారు. ఈ పథకానికి రూ. 5,000 కోట్ల కేటాయింపు జరిగింది. అదనంగా, పేద మహిళల కోసం 'ఇందిరమ్మ గృహ ప్రణాళిక' కింద 4.5 లక్షల ఇండ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చారు.

## యువతకు నూతన ఉపాధి అవకాశాలు

తెలంగాణ ప్రభుత్వం యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని "యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ" ఏర్పాటుకు రూ. 1,000 కోట్ల కేటాయించింది. ప్రతి సంవత్సరం 30,000 మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పించనుంది.

## ఆరోగ్య భద్రతకు మెరుగైన వైద్యసేవలు

"రాజీవ్ ఆరోగ్య శ్రీ" పథకాన్ని మరింత విస్తరించి ఉచిత వైద్యం పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచారు. కొత్త మెడికల్ కాలేజీలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు భారీగా నిధులు కేటాయించారు.



# మరోసారి మోసం చేసిన కాంగ్రెస్

## బడ్జెట్‌పై స్పందించిన పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ ఎంపీ రవిచంద్ర

**ఖమ్మం - మహా:** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్పందించారు.నిండు శాసనసభ సాక్షిగా ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెప్పి మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మధ్యంతర, రెండు వార్షిక బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇది అంకెల గారడీ తప్ప,ఈ బడ్జెట్ వల్ల ప్రజలకు కొత్తగా ఒరిగిందేమీ లేదు.రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను మూడు కోట్ల నాలుగు వేల 965 కోట్ల (3,04,965)రూపాయల భారీ బడ్జెట్ ను ప్రతిపాదించింది. మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో 20వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ కోసం బీసీలు గొంతెత్తి డిమాండ్ చేస్తే,అది పక్కన పెట్టి...11,405 కోట్లు మాత్రమే కేటాయించారు. నేతన్నల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టింపు లేదని తేలిపోయింది,ఈ బడ్జెట్ లో కేవలం 371 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు.కేసీఆర్ సుపరిపాలనలో దసరా, రంజాన్, క్రిస్మస్ పర్వదినాల సందర్భంగా అక్కాచెల్లెళ్లకు చీరలు,దుస్తులను అందజేసేవారు, ఇప్పుడా ప్రస్తావనే లేదు. దేవాదాయ శాఖకు కేవలం 190 కోట్లు మాత్రమే కేటాయించారు, దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం అభివృద్ధిని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది.పదవీ విరమణ చేసిన ఉద్యోగులు పింఛన్లు చేతికి రాక,పారిశుద్ధ్య, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీ, ఆశావర్కర్లు నెలల తరబడి జీతాలు అందక గోస పడ్తున్నరు. మొత్తంగా ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆశలు,ఆకాంక్షలపై నీళ్లు చల్లింది.

# అంకెల గారడీ బడ్జెట్

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం - మహా:** తెలంగాణ 2025-26 బడ్జెట్‌పై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ బడ్జెట్‌ను ఓ సినిమా స్క్రిప్ట్‌లా వున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. హామీలు ఇచ్చినా అమలు చేయగలిగే ప్రణాళికలు లేవని పేర్కొన్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా మారుతుండగా, అప్పుల ఊబిలో కూరుకుపోతున్న ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం "రైతు భరోసా" పేరుతో రైతులకు ఎకరానికి రూ. 12,000 అందిస్తామని ప్రకటించింది. కానీ, గతంలో "రైతు బంధు" పథకం అమలు చేయడంలోనే ప్రభుత్వం విఫలమైందని బీజేపీ విమర్శిస్తోంది. రుణమాఫీకి రూ. 20,000 కోట్లు కేటాయించినా, గత సంవత్సరం నిధుల కొరతతో పూర్తిగా అమలు చేయలేకపోయారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకాలు ఆర్థికంగా సాధ్యపడవని బీజేపీ అభిప్రాయపడుతోంది. ఆర్టీసీ ఇప్పటికే రూ. 5,000 కోట్ల నష్టాల్లో ఉండగా, ఉచిత ప్రయాణాలను ఎలా అమలు చేస్తారని ప్రశ్నిస్తోంది. 4.5 లక్షల ఇళ్ల నిర్మాణ హామీ ఇచ్చిన ప్రభుత్వం, గతంలో లక్ష ఇళ్లు కూడా పూర్తిగా ఇవ్వలేకపోయిందని విమర్శించింది. "తెలంగాణ రైజింగ్ 2050" పేరుతో ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని చెప్పిన ప్రభుత్వం, ప్రస్తుత ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకెళుతుందో చెప్పాలని బీజేపీ డిమాండ్ చేసింది. హైదరాబాద్ మెట్రో విస్తరణ మందగించిందని, మూసీ నది శుద్ధి ప్రాజెక్ట్ ఇప్పటికీ అమలు కాలేదని గుర్తుచేసింది. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం రూ. 11,600 కోట్లు కేటాయించినప్పటికీ, ఇప్పటికే ఉన్న గురుకులాలకు సరైన సదుపాయాలు కల్పించలేకపోయిన ప్రభుత్వం కొత్త స్కూళ్లు ఎలా ఏర్పాటు చేస్తుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆరోగ్య రంగానికి రూ. 5,000 కోట్లు కేటాయించినా, ఆరోగ్యశ్రీ పథకానికి బకాయిలు ఇంకా చెల్లించలేదని బీజేపీ ఆరోపిస్తోంది. తెలంగాణ అప్పులు రూ. 5 లక్షల కోట్లకు చేరాయని ఆరోపించారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఇది ప్రజా రంజక బడ్జెట్

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్



**ఖమ్మం - మహా: తెలంగాణ** శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్‌పై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.ఈ బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనానికి పునాదులు వేసిందని, వర్గాలను కలుపుకొని అభివృద్ధిని ధ్యేయంగా రూపుదిద్దుకున్న ప్రజా రంజక బడ్జెట్‌గా అభివర్ణిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఆర్థిక శాఖ మంత్రిగా భట్టి విక్రమార్క రాజ్యాంగబద్ధంగా, భావి భారత పౌరుల మనుగడను దృష్టిలో ఉంచుకొని, వారి అభివృద్ధిని లక్ష్యంగా ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లేలా బడ్జెట్‌ను రూపుదిద్దారని ప్రశంసించారు.గత దశాబ్ద కాలం పాలించిన ప్రభుత్వం ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించిందని, రాష్ట్రాన్ని అధోగతి బాట పట్టించినట్లు మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి, ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ముఖ్యంగా వ్యవసాయ రంగానికి ?24,438 కోట్లను, విద్యుత్ శాఖకు ?21,221 కోట్లను కేటాయించడం రాష్ట్రంలో ఆర్థిక నిర్మాణానికి బలమైన అడుగుగా పరిగణించాల్సిన అంశమని వ్యాఖ్యానించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గారెంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించడం అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకున్నదనికి నిదర్శనమని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీటి రంగాల అభివృద్ధికి పెద్దపీట వేసిన ఈ బడ్జెట్ ద్వారా ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తెచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు రూపుదిద్దుకున్నాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం వేగంగా అడుగులు వేస్తోందని, పథకాల అమలు ద్వారా ప్రజలు మెరుగైన జీవితం పొందాలని ఆకాంక్షించారు. ఈ బడ్జెట్ అభివృద్ధికి, సంక్షేమానికి మధ్య సమతుల్యతను కాపాడిందని, రాష్ట్ర సమగ్ర పురోగతికి దోహదం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా రూపొందించిన ఈ బడ్జెట్ ద్వారా తెలంగాణ కొత్త ఆర్థిక మార్గసూచిని ఏర్పరచుకుంటోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అందువల్లే ఈ బడ్జెట్‌ను సమగ్ర అభివృద్ధి దిశగా రూపొం దించినట్లు వివరించారు. అభివృద్ధిని సమగ్రంగా చేపట్టి, అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్రాన్ని ఆర్థికంగా మరింత పటిష్టం చేసేందుకు చేపట్టిన ఈ ప్రణాళికలు సమర్థవం తంగా అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు వితరణ







**బోనకల్, మహా:** మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ తో పాటు పెన్నులు వితరణ చేశారు. ఈ సందర్భంగా మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోపించాలని అన్నారు.. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మాగి ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ కార్యదర్శి ప్రశాంతి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. దుర్గాప్రసాద్,ఉపాధ్యాయులు ఏవిఆర్ ఆచార్యులు,ఎం తిరుపతరావు, విష్ణువర్ధన్, యశ్వంత్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో ఘనంగా స్వరాజ్యం వర్థంతి




**కూసుమంచి, మార్చి 19, మహా:** కూసుమంచి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల షన్మత రావు మాట్లాతు మల్లు స్వరాజ్యం ఉన్నతమైన భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ కమ్యూనిస్టుల ప్రభావంతో తన చిన్ననాటి నుండి 13, సంవత్సరాల వయసులోనే అజ్ఞాతంలో వెళ్లి తుపాకి సీత భూమి పేద ప్రజల కోసం పోరాటం సాగించింది అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా నాయకత్వం వహించిన వీర వనిత అని, ఆనాటి నుండి తనత తుది శ్వాస విడిచే వరకు తన మాటే ఒక తూటాగా పేద ప్రజల కోసం తమ జీవితాన్ని అంకితం చేసిందన్నారు. కార్మిక వర్గం రాజ్యం సాధించాలని పోరాడిన యోధురాలు ఒక సందర్భంలో ప్రజా ప్రతినిధిగా ఎన్నికై శాసనసభలో తన గళాన్ని విప్పి పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసింది అని అన్నారు. పార్టీలో నిర్మాణపదంగా జాతీయ నాయకురాలుగా ఎదిగి చివరకు టు పార్టీకి అంకితమై ప్రజల పర్చిన పోరాడిన యోధురాలు నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కార దిశగా పోరాటనమే ఆమెకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి, కార్యదర్శివర్గ సభ్యులు తోటకూరి రాజశేఖర్, శీలం గురుమూర్తి బిక్కసాని గంగాధర్, తాళ్లూరి వెంకటేశ్వరావు, ఆఫీస్ కార్యదర్శి ఆఫీస్ కార్యదర్శి పొట్ట పెంజర ప్రసాద్ పాల్గొని నివాళు లర్పించారు.

# వేసవిలో పక్షులకు ఊరట

## ఖమ్మం నగర పాలక సంస్థ మనసును హత్తుకునే చర్య

**ఖమ్మం - మహా:** ఎండల తాపానికి చెట్లు తలవంచినట్లు, పక్షుల నిశ్శబ్దానికి మన మనసు కదలదు. కిలకిలరావాలే కాకుండా, అవి కూడా మనతో పాటు ఈ ప్రకృతిలో జీవించే అమాయక ప్రాణులు. వేసవి రోజుల్లో భానుడి భగభగలు తట్టుకోలేక తాగడానికి తడి దొరకక పక్షులు వేదన పడుతుంటాయి. వాటి కోసం అర్థం చేసుకుని ముందుకు వచ్చే హృదయాలు మన సమాజంలో ఇంకా ఉన్నాయన్న విషయాన్ని ఖమ్మం నగర పాలక సంస్థ మరోసారి చాటి చెప్పింది. నగరంలోని పార్కులు, ఉద్యానవనాలు, బహిరంగ ప్రదేశాల్లో చెట్లకు నీటి పాత్రలను ఏర్పాటు చేయడం ద్వారా, ఎండ వేడిమిలో మట్టికుండల నీడలో అలా ఎగిరివచ్చి కొంచెం ఊపిరి తీసుకునే అవకాశం కల్పిస్తోంది. బహుశా, తాగునీరు లేక వాడిపోయిన రెక్కలతో నిలబడలేని ఓ చిలక, నీటి గుండెలో మునిగి తన జీవస్వరాన్ని మళ్లీ తెచ్చుకోవచ్చు. ఇది కేవలం పర్యావరణ పరిరక్షణ చర్య మాత్రమే కాదు, ఇది మానవత్వం. ఓ చిన్న చిమ్మట తన చిన్న చూపులతో నీటి తడి చుక్క కోసం ఎదురు చూసినప్పుడు, మనం చేసే సహాయం దానికి ప్రాణదానం అవుతుంది. పక్షుల ఊసరవెల్లి లాంటి జీవితం మన చేతుల్లో ఉందనుకున్నారా? అవును, చిన్న పాత్రను ఇంటి ఎదుట పెట్టడమే అయినా, ఓ తడి చోటును వదలకపోవడమే అయినా, మనం తీసుకునే చిన్న నిర్ణయమే అవి బ్రతకడానికి కారణమవుతుంది.నగర పాలక సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల సహకారం అవసరం. ఇళ్ల ముందు, ఆఫీసుల వద్ద, అపార్ట్మెంట్లలో చిన్న చిన్న పాత్రల్లో నీరు ఉంచి మనం ఓ పక్షికి కొత్త జీవితం అందించగలము. ఎవరో చేస్తారన్న ఎదురు చూపులు కాదు, మనమే చేయాలని సంకల్పించాల్సిన సమయం ఇది.మనుషులకే కాదు, మౌన జీవులకూ మనసుండాలి! మనం ఇచ్చే చిన్ని తడితో ఓ పక్షి మళ్లీ రెక్కల విప్పి ఆకాశాన్ని తాకగలుగుతుంది!





## ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే పద్దు



**నేలకొండపల్లి, మార్చి 19 మహా:** అన్ని రంగాల శ్రేయస్సే పరమావధిగా బడ్జెట్ రూప కల్పన జరిగిందని ఇది ప్రజా పద్దు అని కాంగ్రెస్ నాయకులు రావెల కృష్ణారావు పేర్కొన్నారు. నేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...రైతన్నలు ,మహిళలకు లబ్ధి చేకూరే విధంగా బడ్జెట్ రూప కల్పన చేశారని అన్నారు. యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నట్లు తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకానికి బడ్జెట్ కేటాయింపులు హర్షించ దగిన విషయం అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఊతం కల్పించే విధంగా బడ్జెట్ రూపకల్పన చేసిన ప్రభుత్వం కు రుణపడి ఉంటారని పేర్కొన్నారు.బడ్జెట్లో సాగునీటికి.. మున్సిపల్ పట్టణాభివృద్ధి కి అధిక ప్రాధాన్యత ఇవ్వటం సంతోషం అన్నారు. బిల్లులు ఆమోదం పొందిన సందర్భంగా రాష్ట్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు ఉద్యమించాలి



**నేలకొండపల్లి, మార్చి 19 మహా :** తెలంగాణ గడ్డపై భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని ప్రజలందరినీ ఐక్యం చేసి భూస్వాములు, పెత్తందారులు, నైజాం దొరలను గడగడలాడించిన వీరవనిత మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మీ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతిని ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు బలుసు ప్రమీల, ఎడవల్లి సైదమ్మ, కొప్పుల జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఓటు బ్యాంక్గా చూసింది



**నేలకొండపల్లి, మార్చి 19 మహా:** బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ లను ఓటు బ్యాంక్ గా వాడుకుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆరోపించారు. బిల్లులు అమోదం పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్ర పటాల కు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గత ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు గా చూడటం వలన వారికి సరై బుద్ధి చెప్పారని అన్నారు. కుల గణన చారిత్రకం అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వరంగల్ డికరేషన్ మేరకు బిల్లు ను అమోదించినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మాజీ ఎంపీపీ రమ్య, నాయకులు జెర్రిపోతుల అంజిని, వంగవీటి నాగేశ్వరరావు, మైశా శంకర్, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, సూరేపల్లి రామారావు, కడియాల నరేష్, గుండా బ్రహ్మం, మార్తి కోటి, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేష్, ఐతనబోయిన శ్రీనివాసరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, కోటేశ్వరరావు, రాయపూడి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ఉచితంగా స్టడీ చైర్లు

**ఖమ్మం, మార్చి 19, మహా:** ఖమ్మం నగరంలోని పాండు రంగాపురం 2, 4 డివిజన్ల ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు విద్యా సౌకర్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రముఖ వైద్యుడు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మద్దతుతో లయన్స్ క్లబ్ డాక్టర్ బొల్లి శ్రీనివాస్ రావు సహకారంతో 70మంది విద్యార్థులకు స్టడీ చైర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు చైర్లను పంపిణీ చేశారు. విద్యార్థులకు వసతులను అందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమానికి వివిధ యువతా నాయకులు మద్దతు తెలిపారు. స్టేట్ రాజేష్ (శమైర్పేట్), డాక్టర్ సాయి గౌతమ్, రంజిత్ పగిండ్ల, డివిజన్ యువజన నేతలు జక్కుల రాజేష్, వేముల శ్రావణ్, జిలకర సురేష్, బీసీ టౌన్ ప్రెసిడెంట్ గోనే శ్రీశ్రీ, ఎం. వీరేష్, సంతోష్, రమేష్, హనీఫ్ పాషా, కొండల్ రావు, శేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అండగా నిలిచారు.



## ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలి

**ఖమ్మం - మహా:** రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం మరోసారి కదిలించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఆశా వర్కర్లకు పర్మినెంట్ ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు తక్షణం రూ.18,000 ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి ఇతర ఉద్యోగ భద్రతా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఆశా వర్కర్లు ఆరోగ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికే సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం దురదృష్టకరం అని నేతలు అన్నారు.

## కాంగ్రెస్ బడ్జెట్ ....రైతు పక్షపాతి బడ్జెట్



**బోనకల్, మహా:** శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామా కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునర్జీవనానికి పునాది వేసిందని ఆనందించారు..రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవడం పై దృష్టి పెట్టారని అందుకే డాంబికాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందించారని పేర్కొన్నారు..ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ శాఖ కు 24,438 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ కు 21,221 కోట్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రు 23000 కోట్లు,రాజీవ్ విద్య వికాస్ నికి రు 6000 వేల కోట్లు,ఎస్సీ,ఎస్టీ బీసీల సంక్షేమానికి పెద్ద యెత్తున నిధులు కేటాయించిన ప్రభుత్వం,6 గ్యారంటీల అమలుకు పద్దులో అధిక మొత్తం కేటాయించారన్నారు..అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రూపదిద్దుతుందని తెలిపారు.. అందుకే విద్య వైద్యం వ్యవసాయ సాగునీటి రంగాల అభ్యున్నతి సంక్షేమ అభివృద్ధిని సహకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు ముందుకు వేస్తుందని వివరించారు.

## మహాత్మా బాపూలే గురుకుల పాఠశాలలో సీట్ల భర్తీకి ఆహ్వానం

**బోనకల్, మహా:** మహాత్మా జ్యోతి బాపూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బిసి బాల బాలికల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6,7,8,మరియు 9వ తరగతులలో ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు బీసి,ఎస్సీ,ఎస్టీ, మరియు ఓసి/ఇబిసిలకు చెందిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహాత్మా జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి పత్రిక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చివరి తేదీ 31.03.2025 కావున ఆసక్తి గల బాల బాలికలు 150 రూపాయల రుసుము తో మార్చి 31 లోపు కుల సర్టిఫికెట్,ఆదాయ సర్టిఫికెట్,ఆధార్ కార్డు,బర్త్ సర్టిఫికెట్ ,ఫోటో తో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20న ఉంటుందని, httpc//mjptbcadmissions.org%/ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొగలరని మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల(బోనకల్) ప్రిన్సిపల్ తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
20-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## సునీతాకు శుభాకాంక్షలు: నామ



**ఖమ్మం - మహా:** తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకొని భూమిమీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ కు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ అంతరిక్ష పరిశోధన రంగంలో విశేష సేవలు అందించిన సునీతా విలియమ్స్ ధైర్య సాహసాలు, అంతరిక్ష ప్రయోగాల్లో వారు చూపించిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనలో మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనమని నామ నాగేశ్వరరావు అన్నారు. సునీతా విలియమ్స్ భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలుస్తారని సైన్స్ మరియు స్పేస్ టెక్నాలజీ అభివృద్ధికి ఇది స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. సునీతా విలియమ్స్ సాధించిన ఘనత ప్రపంచ వ్యాప్తంగా పరిశోధకులకు, వ్యోమగాములకు, యువతకు గొప్ప మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు.

## మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.



**ఖమ్మం, మార్చి -19, మహా:** మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణతో పాటు, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పోలేపల్లి వద్ద మున్నేరు పై జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి, మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చే స్థలం, మున్నేరు యాక్విడేట్ ను పరిశీలించారు.

## ప్రజల ఆశలు ప్రతిభింభించని రాష్ట్ర బడ్జెట్



**ఖమ్మం - మహా:** తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ మూడు లక్షల కోట్ల రూపాయలు దాటినప్పటికీ బడ్జెట్ను పరిశీలిస్తే ప్రజల ఆశలు ప్రతిభింభించేలా లేవని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రజల ఆశలను ఈ బడ్జెట్ నెరవేర్చదని ఆయన స్పష్టం చేశారు. బడ్జెట్పై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హామీల అమలుకు రూ. 56వేల కోట్లు కేటాయించినప్పటికీ హామీల అమలు నెరవేర్చే పరిస్థితి లేదన్నారు. సాగునీటికి రూ. 23వేల కోట్లు మాత్రమే కేటాయించడం వల్ల ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తయ్యే పరిస్థితి లేదన్నారు. విద్య, వైద్య రంగాలకు కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. గత ఏడాది కంటే విద్యా రంగానికి బడ్జెట్ పెరిగిన ఆశించిన స్థాయిలో లేదన్నారు. పంచాయతీరాజ్ శాఖకు బడ్జెట్ కేటాయింపుల్లో గతేడాది కంటే తగ్గాయని హేమంతరావు తెలిపారు.

## ఎస్బీఐ మేనేజర్‌కు రాష్ట్ర స్థాయిలో అవార్డు



**కూసుమంచి,మార్చి 19, మహా:** కూసుమంచి ఎస్ బీఐలో ఉత్తమ సర్వీసు లు అందించిన మేనేజర్ వడ్త్యా సురేందర్కు రా ష్ట్రస్థాయి దక్కింది. అవార్డు హైద్రాబా ద్ లో ఎస్బీఐ సీజీఎం మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. మండలంలోని లోక్యాతం డాకు చెందిన సురేందర్ రెండున్నర సంత్సరాల కిందట కూసుమం చిలో ఎస్బీఐ మేనేజర్ గా బదిలీపై వచ్చారు. ఉత్తమ బ్యాకింగ్తో పాటు, ఎక్సెంట్ పెర్ఫామెన్స్ కింద మేనేజర్గా గుర్తింపు రావటం పట్ల సిబ్బంది, వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ



బోనకల్,మహా: మార్చి 21 నుంచి ఏప్రిల్ రెండు వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య పత్రిక ప్రకటనలో కోరారు,ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30గంటల నిమిషాల వరకు పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు,పరీక్ష సమయంలో వచ్చే పుకార్లు,అసత్య ప్రచారానికి తావివ్వొద్దని విజ్ఞప్తి చేశారు,పరీక్ష కేంద్రంలో ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరిస్తామన్నారు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలన్నారు.

# విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాయాలి

## చదువుతో పాటు ప్రతి రోజు తగిన సమయం నిద్రపోవాలి

### ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం - మహా:** ఆందోళన చెందకుండ, భయం వీడి 10వ తరగతి పరీక్షలు విద్యార్థులు ప్రశాంతంగా రాయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం కొణిజర్ల మండలం తనికెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. 10వ తరగతి పరీక్షలను సులువుగా రాసేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులంతా ప్రణాళిక ప్రకారం సిద్ధమవ్వాలని, ఎటువంటి భయం, ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. పరీక్షలు అంటే భయం ఉండవద్దని, మనం ఆందోళన చెందితే పరీక్ష హాల్ లో చదివింది కూడా మర్చిపోతామని అన్నారు.

మనం ప్రశాంతంగా ఉంటే పరీక్షలను బాగా రాసే అవకాశం ఉంటుందని, చదువుతో పాటు విద్యార్థులు ప్రతి రోజూ నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని, తగినంత సమయం నిద్రపోవాలని, మన శరీరానికి అవసరమైన విశ్రాంతి అందిస్తే పరీక్ష హాల్ లో బాగా ఉత్సాహంగా పరీక్ష వ్రాయ గలుగుతామని అన్నారు. మనం సంవత్సరం పాటు చదివిన చదువు పరీక్షలో వచ్చే ఫలితాలపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు జాగ్రత్త వహించాలని సూచించారు. 10వ తరగతి తర్వాత మనం నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం ఉన్నత చదువులు చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మనం ఎదిగిన తర్వాత మరో 10 మందికి సహాయం చేయాలని, ఇతరుల ఎదుగుదలకు మనవంతు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం అదే పాఠశాలలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ తరగతి నిర్వహణ, విద్యార్థులు ఇంగ్లీషు మాట్లాడుతూ గ్రూప్ గా ప్రదర్శించిన ప్రదర్శలను తరగతి గదిలో పిల్లల మధ్యలో కూర్చొని కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్ల భాషలో కమ్యూనికేట్ చేయాల్సి వస్తుందని, ఆంగ్ల భాషపై మనకు పట్టు ఉంటే మన టాలెంట్, జ్ఞానాన్ని ఇతరులకు చెప్పేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.



### రెగ్యులర్ గా చదివితే ఫలితాలు

గత 4 నెలల కాలంలో విద్యార్థులలో మంచి పురోగతి సాధించడం జరిగిందని అన్నారు. మనల్ని చూసి మరో 100 మంది ముందుకు వచ్చి చదువుకోవాలని ఆ స్థాయికి మనం ఎదగాలని అన్నారు. ఒక్క రోజులోనే ఏది సాధ్యం కాదని, రెగ్యులర్ గా చదివితే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. మనకు ఆంగ్లం ఒక రోజులోనే రాదని, భయం, మొహమాటం లేకుండా ఇతరులతో మాట్లాడటం ప్రారంభించాలని, తప్పులను సరి చేసుకుంటూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ కొంత సమయం ఆంగ్ల భాష నేర్చుకోవడానికి కేటాయించాలని కలెక్టర్ అన్నారు.

### అమ్మాయిలు చదవాలి

అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు అవకాశాలు కల్పించాలని అన్నారు. అమ్మాయిలు ఉన్నత చదువులు చదవాలని, ఎట్టి పరిస్థితుల్లో చదువు మధ్యలో ఆపేయవద్దని అన్నారు. అనంతరం తనికెళ్ళ గ్రామ సెంటర్ ప్రధాన రహదారి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.

## ఐద్వా ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి



**మహా భద్రాచలం:** ఉపన్యాసాలతో బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసి దొరల గుండెల్లో తూటాలను పేల్చిన వీర వనిత మల్లు స్వరాజ్యం అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి అన్నారు.బుధవారం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదురాలు మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సభలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు నాదెళ్ల లీలావతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. స్వరాజ్యం చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జీవన జ్యోతి , వై పూర్ణిమా దేవి, గౌతమి యే జే, ఆఫీస్ భేరర్స్ సక్కుభాయి, జీ నాగలక్ష్మి, ఎమ్ సుబ్బలక్ష్మి , పట్టణ కమిటీ దనమ్మ,డి నాగలక్ష్మి ,సౌదామిని ,సౌభాగ్యం సభ్యులు కే సుసిల , గణపతమ్మ,సి యెచ్ తడితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు

## భక్తులు కోసం ఉచిత రవాణా సౌకర్యం: కలెక్టర్ జితేష్ వి పాటిల్

**మహా భద్రాచలం:** ఏప్రిల్ 6,7 తేదీలలో భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవం మరియు పట్టాభిషేకం వేడుకను తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని భద్రాచలం వచ్చే భక్తుల కోసం చలువ పందిళ్లు, త్రాగునీరుతో పాటు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి కల్యాణానికి మరియు పట్టాభిషేకం మహోత్సవానికి అధిక సంఖ్యలో తరలిరావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

బుధవారం నాడు శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణం ఏర్పాట్ల కొరకు మిథిలా స్టేడియంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే భక్తులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని ఇరిగేషన్ శాఖ ద్వారా కల్యాణ మండపంలోని భక్తులకు మరియు కళ్యాణం మండపం బయట ఉండే భక్తులకు ఇరిగేషన్ శాఖ ద్వారా ప్రత్యేకంగా పాలి హౌజ్ లు ఏర్పాట్లు చేస్తున్నామని అలాగే గోదావరి కరకట్ట పక్కన తక్కువ ఖర్చుతో భక్తులు బస చేయడానికి క్యాంప్ సైడ్ హౌస్ లు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుతం దేవస్థానానికి సంబంధించిన అన్ని పనులు పూర్తి అయిపోయాయని, కళ్యాణ మండపంలో జరగవలసిన ఏర్పాట్లను ప్రత్యేకంగా అధికారులను నియమించడం జరిగిందని, అధికారులు వారికి అప్పగించిన పనుల ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి భక్తులు భద్రాచలం రాగానే వారికి కళ్యాణమండపానికి నేరుగా వెళ్లడానికి ముఖ్యమైన ప్రదేశాలలో భక్తులకు తెలిసే విధంగా ఫ్లెక్సీలు, రూట్ మ్యాప్ లు ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులందరికీ స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎండాకాలం నడుస్తున్నందున భక్తులు వారు బసచేసే ప్రాంతం నుండి కళ్యాణ మండపానికి రావడానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని, కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, అందుకు భక్తులు కూడా అధికారులకు సహకరించి స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి తిరిగి మీ గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. అనంతరం భక్తుల కొరకు పెర్మనెంట్ గా, తాత్కాలికంగా నిర్మాణం చేపడుతున్న టాయిలెట్లు, వాష్ రూమ్ లు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ శాఖ డి ఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం డి ఈ రవీందర్,తాసిల్దార్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరు సాగునీటిని సద్వినియోగం చేసుకోండి

**కూసుమంచి, మార్చి 19, మహా:** రైతులందరు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని అగ్రికల్చర్ కూసుమంచి మండలం అధికారి రామడుగు వాణి రైతులను కోరారు. బుధవారం కూసుమంచి మండలంలోని నేలపట్ల గ్రామంలో రైతులకు కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో భూగర్భ జలాలు తగ్గిపోతున్నట్లు గమనించడం జరిగిందని, దీనిని అధిగమించేందుకు శ్రీయుత జిల్లా కలెక్టర్ గారి సహకారంతో రైతుల వ్యవసాయ భూముల్లో నీటి కుంటలను ఈజీఎస్ ద్వారా తవ్వించేందుకు నిర్ణయించారని కావున ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ భూమిలో వాలు ఉన్న ప్రదేశంలో భూమిని చూపించినట్లైతే రైతులకు ఎటువంటి ఖర్చు లేకుండా వారి కోరిన పరిమాణంలో నీటి గుంటలు తవ్వించి ఏర్పాటు చేస్తారని,తద్వారా వర్షపు నీటిని నిల్వ వుంటుకొనే అవకాశం ఉందని తెలియజేశారు. భూమి విస్తీర్ణంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క రైతు ఈ పథకానికి అర్హులేనని తెలియజేశారు. కావున ఆసక్తిగల రైతులు వ్యవసాయ శాఖ ఏఈఓలను కానీ మండల వ్యవసాయ అధికారిని గాని సంప్రదించాలని కోరారు. అనంతరం రైతులకు



పామ్ ఆయిల్ పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీ సౌమ్య రైతులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ నిర్మాణ స్థలాల పరిశీలన

**బోనకల్,మహా:** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని అభివృద్ధి చేయడం,ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నంలో భాగంగా ప్రతీ నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇంటర్నేషనల్ మోడల్ అండ్ రెసిడెన్షియల్ పాఠశాలలు



పనులు శరవేగంగా సాగుతున్నాయి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మండల పరిధిలోనీ లక్ష్మీపురం గ్రామంలో 401 సర్వే నెంబర్లో గల 30 ఎకరాల ప్రభుత్వ భూమిలో నిర్మించనున్న ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ నిర్మాణం కోసం సేకరించిన భూమిని బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్య,మహిళా మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు షఫిమియా,విన్సెంట్ రావు,మండల తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ తో కలసి మౌలిక సదుపాయాలను పరిశీలించారు.

# ముగ్గురు మంత్రులు ఉన్నా.. సాధించింది ఏమి లేదు

**మహా భద్రాచలం:** కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ ని పటిష్టం చేయనున్నట్లు బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం భద్రాచలం వచ్చిన ఆయన రామయ్యను దర్శించుకున్న అనంతరం స్థానిక రెడ్ల



సత్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ, జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ కథ సమాప్తమయిందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం ఉన్న ముగ్గురు మంత్రులు ఎలాంటి ప్రత్యేక నిధులు జిల్లా కోసం తీసుకురాకపోగా, పాత పనులకు కమీషన్లు వసూలు చేస్తూ, అవినీతికి పరాకాష్టగా మిగిలారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, బీజేపీ సీనియర్ నాయకులు త్రినాథ రావు, ములిశెట్టి రామ్మోహన్ రావు, పసుమర్తి సతీష్, రఘురాం, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు,బిట్రగుంట్ల క్రాంతి కుమార్, బీజేపీ భద్రాచలం, చర్ల మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాసరావు, నూపా రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మహిళా మోర్చా నాయకులు ముక్కెర కోటేశ్వరి పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి వినతి

**ముదిగొండ మార్చి 19 మహా :** మండలపరిధిలో యడవల్లి,కట్టకూరు,మాదాపురం గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారతీయ కిసాన్ సంఘ్ (బికెఎస్) ఆధ్వర్యంలో ఈఆర్సి చైర్మన్కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బికెఎస్ మండల అధ్యక్షకార్యదర్శి దొంతగాని కొండయ్య,ఆత్మకూరు సురేష్ మాట్లాడుతూ యడవల్లి గ్రామంలో యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ముందు గత రెండు సంవత్సరాల క్రితం నూతన విద్యుత్ పోల్స్ వేసి విద్యుత్ తీగలు లైను ఇవ్వలేదని,విద్యుత్ శాఖ అధికారులను అడిగితే రేపు,మాపంటూ కాలయాపన చేస్తూ గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.

# ఆరు గ్యారెంటీల హామీని అమలు పరచాలి

**ముదిగొండ మార్చి 19 మహా :** ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని అమల చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యద ర్శి బట్టు పురుషోత్తం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ (ఎం) రాష్ట్ర



కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ముదిగొండ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యం చేసుకుని ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు.

# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**నేలకొండపల్లి, మార్చి 19 మహా:** పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తెలిపారు. మండలం లోని పరీక్ష కేంద్రాలను బుధవారం పరిశీలించారు. ఈ నెల 21 నుంచి వచ్చే నెల 2 వరకు పది పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలం లోని నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, చెరువుమాధారం లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 456 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు పేర్కొన్నారు. వీరిలో 232 మంది బాలికలు, 224 మంది బాలురలు ఉన్నారు. సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాల కేంద్రంలో 170 మంది, నేలకొండపల్లి హైస్కూల్ లో 171 మంది. చెరువుమాధారం హైస్కూల్ లో 115 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. మూడు పరీక్ష కేంద్రాలకు 44 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహిస్తారని తెలిపారు.

## చారిత్రాత్మక బిల్లులను ఆమోదించటం పట్ల టీడీపీ హర్షం



**మధిర మార్చి 19 మహా:** బడుగు బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్ మరియు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లులను శాసనసభ శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మక నిర్ణయం అని ఈ నిర్ణయం పట్ల టిడిపి హర్షం వ్యక్తం చేస్తుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖమ్మం పార్లమెంట్ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మక నిర్ణయానికి సారథ్యం వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డికి టీడీపీ అభినందనలు తెలియజేస్తున్నది అన్నారు ఈ రెండు కీలక బిల్లులకు ఆమోదం లభించుటకు సహకరించిన వారందరికీ టీడీపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నది అన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో ఖమ్మం జిల్లాకు అన్యాయం



**ఖమ్మం, మార్చి 19, మహా:** ఆర్థికమంత్రితో సహా ముగ్గురు కీలక మంత్రులు ఖమ్మం జిల్లావారే అయినప్పటికీ, బడ్జెట్ కేటాయింపుల్లో ఖమ్మం జిల్లాకు తీవ్రమైన అన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం నాడు శాసనసభలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2025%-%26 బడ్జెట్‌లో సీతారామ ప్రాజెక్టుకు కేవలం 699 కోట్లు కేటాయించడం అందుకు నిదర్శనమన్నారు. 19 వేల కోట్ల అంచనా వ్యయంలో 17 సం.లలో 7 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. 2026 ఆగస్టుకు పూర్తి చేస్తామని వైరాలో జరిగిన సభలో స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారని, ఈ రకంగా కేటాయింపులు ఉంటే 2040 సంవత్సరం నాటికి కూడా సీతారామ పూర్తికాదన్నారు.

## రైతు పక్షపాతి బడ్జెట్



**చింతకాని, మార్చి 19(మహా):** శాసనసభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ .శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై మడిపల్లి భాస్కర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునర్జీవనానికి పునాది వేసిందని ఆనందించారు. రాష్ట్రాన్ని పునర్నించుకోవడంపై దృష్టి పెట్టారని అందుకే డాంబికాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందించారని పేర్కొన్నారు.

## ఖమ్మం నగరపాలక సంస్థలో నిర్లక్ష్యంపై కఠిన చర్యలు



**ఖమ్మం - మహా.:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిమితిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పర్యవేక్షకులు తమ బాధ్యతల పట్ల అలసత్వం వహించినందుకు చర్యలు ఎదుర్కొంటున్నారు. వ్యాపార అనుమతిపత్రాల వసూలు, పునరుద్ధరణలో నిర్లక్ష్యం, అలాగే ప్రజల అభిప్రాయాలను సేకరించడంలో ఉద్దేశపూర్వకంగా విఫలమైనందుకు కె. మల్లయ్య, ఎన్. ఎల్లస్వామి, జె. భీమయ్యలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. పట్టణ పరిపాలనలో స్పష్టత, సమర్థత పెంచే విధంగా అధికారులు విధినిబద్ధతతో పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలను సేకరించి, వాటి ఆధారంగా సేవలను మెరుగుపరచాలని, అలాగే అనుమతిపత్రాల విధానాన్ని క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించారు.

## ప్రత్యేక ప్రార్థనలతో సిలువ మార్గం

**బోనకల్, మహా:** రాబోయే గుడ్ ఫ్రైడే రోజున క్రీస్తుకు వేసే సిలువతో ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో రెబ్బవరం విచారణ ఫాదర్,ఆర్.సి.యం సంఘస్తులు ఆధ్వర్యంలో లోక రక్షకుడైన క్రీస్తు..సర్వ మానవ పాప విముక్తి కోసం మరణ శిక్ష పొందిన రోజును శుభ శుక్రవారంగా పేర్కొంటూ క్రైస్తవ విశ్వాసులందరూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కరుణామయుడు సిలువ మోసిన రోజును స్మరించారు,బుధవారం ప్రత్యేక ప్రార్థనలతో గ్రామంలోని వాడవాడల తిరుగుతూ ప్రార్థనలు నిర్వహించారు,మానవులు చేసిన పాపాలను తను మోస్తూ సిలువపై ప్రాణాలను అర్పించి త్యాగాన్ని చాటిన ఏసును స్తోత్రాలతో కీర్తించారు.సిలువ ధ్యానాన్ని పాటించారు.భక్తితో 40 రోజులపాటు ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న విశ్వాసులు సంప్రదాయంగా సిలువను మోస్తూ అనంతరం చర్చిలకు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.




# నెల్లూరికి అభినందనల వెల్లువ

### నూతన బీజేపీ జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

### పార్టీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్ష

**ఖమ్మం - మహా:** బీజేపీ నూతన జిల్లా అధ్యక్షునిగా నెల్లూరి కోటేశ్వరరావు నియామకం జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలను రేపింది. ఆయన నాయకత్వాన్ని అభినందిస్తూ పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకుని సన్మానాలు నిర్వహించారు. కోటేశ్వరరావు నాయకత్వంలో పార్టీ మరింత బలపడాలని ఆశిస్తూ, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నాయకత్వ బాధ్యతలు చేపట్టిన ఆయన, పార్టీ విస్తరణ కోసం కార్యాచరణను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. పలువురు పార్టీ నేతలు మాట్లాడుతూ, కోటేశ్వరరావు నాయకత్వంలో బీజేపీ మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆయన కృషి చేయాలని కోరుతూ, కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచిం చారు. కోటేశ్వరరావును అభినందించేందుకు వచ్చిన వారిలో ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు ఉన్నారు. పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమని, అందరి సహకారంతో బీజేపీని మరింత దృఢంగా నిలబెట్టేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

### తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం - మహా:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు...ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురంలో గల టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో నియోజకవర్గంలోని సుమారు 1500మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ%ౌ% ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మైనార్టీలు కోరిన అన్ని కోరికలు తీర్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మంత్రి పొంగులేటి తెలిపారు. కోరిక చిన్నదైనా, పెద్దదైనా వాటిని చిత్త శుద్ధితో నెరవేరుస్తామని తెలిపారు. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాస్ అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఈ పథకంలో ముస్లిం మైనార్టీలకు కూడా న్యాయం జరుగుతుందని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో సుమారు 40నుంచి 45 మసీదులు ఉన్నాయని వాటి అభివృద్ధికి ఈ నెల 30న జరుపుకునే రంజాన్ పండుగకు ముందుగానే ఒక్కో మసీదుకి రూ. లక్ష చొప్పున మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కబర్ స్తాన్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈద్గా ఏర్పాటుకు కూడా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గత ఏడాది వచ్చిన వరదల్లో తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వంతన పై చిక్కుకున్న కొంతమంది వరద బాధితులను రక్షించిన సుభానిని ప్రత్యేకంగా అభినందించడంతో పాటు అతనికి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

FOLLOW: @ANNTELUGU
20-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
MAHA PATRIKA
మహా పత్రిక
ANN తెలుగు

# మహా ప్రస్థానం... మహాద్భుతం!

## ఖమ్మం, సత్తుపల్లిలో మోడల్ వైకుంఠధామాలు రాష్ట్రానికే ఆదర్శం

## భూలోక స్వర్గాల్లా తీర్చిదిద్దే ప్రణాళిక - మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

**ఖమ్మం - మహా:** మరణం మానవ జీవితానికి ఓ అంతిమ గమ్యం%ే% కానీ, ఆ చివరి ప్రయాణం కూడా సముచిత గౌరవంతో, సౌకర్యవంతంగా సాగాలని రాష్ట్ర ప్రభుత్వం కొత్త మార్గాలను అన్వేషిస్తోంది. జననం ఎంత పండుగో%ే% చివరి ప్రయాణం కూడా అంతే గౌరవప్రదంగా ఉండాలి. అందుకు సముచితమైన వేదికగా అత్యాధునిక వైకుంఠధామాలను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.

ఈ క్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైకుంఠధామాల అభివృద్ధిపై బుధవారం హైదరాబాదులో సమీక్ష జరిగింది. మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అగస్త్య, సత్తుపల్లి కమిషనర్ నరసింహ పాల్గొన్నారు. ఖమ్మం, సత్తుపల్లిలను మోడల్‌గా అభివృద్ధి చేసి, రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలపాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. సూర్యాపేట, నల్గొండ తరహాలో అభివృద్ధి చేయాలని సూచించిన ఆయన, అంత్యక్రియల ప్రదేశాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా, ఆధ్యాత్మిక శోభతో రూపొందించాలన్నారు. ఈ మేరకు భూలోక స్వర్గాల్లా తీర్చిదిద్దేలా నూతన ప్రణాళిక రూపొందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. “ప్రతి జీవన ప్రయాణానికీ ఓ ముగింపు ఉంటుంది%ే% కానీ, ఆ ముగింపు మరచిపోలేని గౌరవంతో సాగాలి” అని మంత్రి తుమ్మల అన్నారు. ఖమ్మం, సత్తుపల్లి వైకుంఠధామాలను అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దాలని, ఈ మేరకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులు ఆధునిక వైకుంఠధామాల నమూనాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో చూపించారు. వాటిని పరిశీలించిన మంత్రి, పచ్చదనంతో మెరుస్తూ, పరిశుభ్రతతో ఆకర్షణీయంగా, నూతన హంగులతో శాశ్వత జ్ఞాపకాలుగా నిలిచేలా నిర్మించాల్సిన అవసరాన్ని ఉద్ఘాటించారు. ఈ కొత్త తరహా వైకుంఠధామాల రూపకల్పనతో రాష్ట్రంలో మరణానంతర సంస్కారాలకు కొత్త దారులు తెరవనున్నాయి. ఇది శాశ్వతమైన సంస్కృతి మార్పుకు దారి చూపే గొప్ప ప్రాజెక్టుగా నిలవనుంది. “మరణం ఒక అనంత విశ్రాంతి%ే% కానీ, ఆ విశ్రాంతిని గౌరవప్రదంగా, ఆత్మీయంగా, ఆధ్యాత్మిక శోభతో తీర్చిదిద్దే లక్ష్యంతోనే ఈ వైకుంఠధామాలు రూపొందిస్తున్నాం” అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఇది కేవలం ప్రాజెక్ట్ కాదు ఓ సాంస్కృతిక పరివర్తన.



### కీలక ఆదేశాలు - వైకుంఠధామాల రూపకల్పన

భూమి కేటాయింపు నుంచి నిధుల విడుదల వరకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలి. అన్ని మతాలకు సమ ప్రాధాన్యతతో ఈ వైకుంఠధామాలను అభివృద్ధి చేయాలి. ప్రతి వైకుంఠధామంలో పచ్చదనం, పరిశుభ్రత ప్రధానంగా ఉండాలి. విశ్రాంతి మందిరాలు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, సముదాయిక అంత్యక్రియల వేదికలు ఏర్పాటు చేయాలి. అత్యాధునిక సౌకర్యాలతో, భక్తులు, బంధువులు శాంతిగా సమయం గడిపేలా అభివృద్ధి చేయాలి. భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఖమ్మం, సత్తుపల్లి

### మహా ప్రస్థానం - ఓ మధురమైన జ్ఞాపకంగా..

ఇంతవరకు వైకుంఠధామాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. కానీ, ఇప్పటి నుంచి అవి ఓ మోడరన్ ఆలయాల్లా మారబోతున్నాయి. వృద్ధాప్యంలోకి ప్రవేశించిన ప్రతి మనిషి, “నా చివరి విశ్రాంతి ఇక్కడే ఉండాలని” అనుకునేలా వైకుంఠధామాలను రూపుదిద్దాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఖమ్మం, సత్తుపల్లి ఈ మార్గంలో ముందంజ వేస్తూ, రాష్ట్రానికే మార్గదర్శిగా నిలుస్తాయి. మరణాన్ని ఒక విషాద ఘట్టంగా కాకుండా, ఓ గౌరవప్రదమైన విశ్రాంతి స్థలంగా మార్చే ఈ ప్రాజెక్ట్, దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును తెచ్చేలా కనిపిస్తోంది.

## ప్రజా వ్యతిరేక బడ్జెట్

### బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్




**ఖమ్మం, మార్చి 19, మహా:** తెలంగాణ 2025-26 సంవత్సర బడ్జెట్‌పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఈ బడ్జెట్‌ను పూర్తిగా ప్రజా వ్యతిరేకమని ఖండించారు. ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి కాకుండా, ప్రజలపై భారాలు మోపడానికే రూపొందించారని ఆయన ఆరోపించారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణ ప్రజలకు దక్కిందేమిటంటే కేవలం ‘గుండు సున్న’ మాత్రమేనని మండిపడ్డ ఆయన, ఎన్నికల ముందు గట్టిగానే హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజలను పూర్తిగా నిరాశకు గురిచేసిందని పేర్కొన్నారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా, ప్రజలను మోసం చేసే విధంగా బడ్జెట్‌ను రూపొందించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలను ద్రోహం చేసే విధంగా ఈ బడ్జెట్ రూపుదిద్దుకుందని, రాష్ట్రాభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన దుస్థితి నెలకొన్నదని ఆయన విమర్శించారు.

## ఎస్సీ వర్గీకరణ విజయం అమరులకు అంకితం ఎమ్మార్పీఎస్



**బోనకల్,మహా:** మండల కేంద్రంలో మూడు దశాబ్దాల మాదిగల ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ కోట హనుమంతరావు అధ్యక్షతన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ గౌరవాధ్యక్షులు తోటపల్లి సాల్మన్ రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు మాదిగ, మాజీ అధ్యక్షులు మంద అశోక్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు తోటపల్లి చిన్న సైదులు, కోట కొండ, మర్రి కరణం, రాజశేఖర్, వెంకటేష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## దివాళా కోరు బడ్జెట్



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 19 ,మహా:** 2025-2026 సంవత్సరానికి కాను తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన బడ్జెట్ దివాలా కోరు బడ్జెట్ అంటూ మాజీ మంత్రి కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. ఇది ముమ్మాటికీ పేదల వ్యతిరేక బడ్జెట్ అని, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసే బడ్జెట్ అంటూ వనమా విమర్శలు గుప్పించారు. 6 గ్యారంటీలతోపాటు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలకు వెన్నుపోటు పొడిచే బడ్జెట్ అని, ఇది పూర్తిగా అంకెల గారడీగా తలపించే బడ్జెట్ లా ఉందంటూ వ్యాఖ్యానించారు.

## అంకెల గారడీ తప్ప హామీల అమలుకు పాతర



**కొత్తగూడెం, మార్చి 19, మహా:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిశీలిస్తే అంకెల గారడి తప్ప మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలకు పాతర వేశారని, అబద్ధాలు అంకెలు తప్ప వాస్తవాలు లేవని, ప్రధాన రంగాలకు బడ్జెట్లో కేటాయింపులు లేకపోవడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు అద్దం పడుతుందని కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి విమర్శించారు. ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... ఆరు గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆరోపించారు.